ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30-08-2025 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, జపాన్ ల మధ్య వ్యూహాత్మక, ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని మరింతగా పెంచే లక్ష్యంతో దశాబ్ద కాలం పాటు సాగిన సమగ్ర కార్యప్రణాళికను ప్రధానమంత్రి నరేంద్రమోదీ, జపాన్ ప్రధానమంత్రి షిగేరు ఇషిబా ఆవిష్కరించారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ , విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

3. 2025-26 మొదటి త్రైమాసికంలో మన దేశ వాస్తవ స్థూల దేశీయోత్పత్తి ( GDP) 7.8 శాతం పెరుగుతుందని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ సూచించింది.

4. 2030 కామన్వెల్త్ క్రీడలను నిర్వహించడానికి మన దేశం ప్రతిపాదనను సమర్పించింది.

**MORN PM-JAPAN**

భారత్, జపాన్ దేశాల మధ్య వ్యూహాత్మక , ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని మరింతగా పెంచే లక్ష్యంతో దశాబ్ద కాలం పాటు సాగిన సమగ్ర కార్యప్రణాళికను ప్రధానమంత్రి నరేంద్రమోదీ , జపాన్ ప్రధానమంత్రి షిగేరు ఇషిబా ఆవిష్కరించారు. నిన్న టోక్యోలో జరిగిన శిఖరాగ్ర సమావేశ

చర్చల అనంతరం ఇరువురు నేతలు ఈ ప్రకటన చేశారు. 15వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశం సందర్భంగా , ప్రధానమంత్రి నరేంద్రమోదీ జపాన్ ప్రభుత్వాధినేత ఇషిబా , ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయి ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించారని , రెండు దేశాల ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి అంగీకరించా మని ప్రధానమంత్రి మోదీ సామాజిక మాధ్యమంలో తెలిపారు. కాగా, చర్చల అనంతరం సంయుక్త విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... వచ్చే దశాబ్దానికి పెట్టుబడి , నూతన ఆవిష్కరణలు, పర్యావరణం, సాంకేతికత, ఆరోగ్యం, వాహనాలు, ఇరు దేశాల ప్రజల మధ్య మార్పిడి, తదితర భాగస్వామ్యాలపై దృష్టి సారించే కార్యప్రణాళికను రెండు దేశాలు రూపొందించాయని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. రాబోయే 10 సంవత్సరాలలో జపాన్ నుండి భారత్ కు 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడిని రాబట్టడానికి ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయని మోదీ అన్నారు.

**(S/B PM-TEN TRILLION YEN INVESTMENT)**

## MORN PM-JAPAN - 2

భారత్, జపాన్ స్వేచ్ఛాయుత , బహిరంగ, శాంతియుత, సంపన్నమైన, నియమాల ఆధారిత ఇండో-పసిఫిక్‌కు కట్టుబడి ఉన్నామని నరేంద్రమోదీ స్పష్టం చేశారు. అదే సమయంలో రక్షణ పరిశ్రమ, ఆవిష్కరణలలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని రెండు దేశాలు నిర్ణయించాయని ప్రకటించారు. రక్షణ , సముద్ర భద్రతకు సంబంధించి ఉగ్రవాదం , భద్రత గురించి రెండు దేశాలకు ఒకే విధమైన ఆందోళనలు ఉన్నాయని నరేంద్రమోదీ అన్నారు.

**(S/B PM-SECURITY)**

## NSD

**PM MODI-PTUIN MEETING**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్‌లో భారతదేశానికి వస్తారని క్రెమ్లిన్ విదేశాంగ విధాన సహాయకుడు యూరి ఉషాకోవ్ తెలిపారు. చైనాలోని టియాంజిన్ నగరంలో జరిగే

షాంఘై సహకార సంస్థ ( SCO) శిఖరాగ్ర సమావేశం సందర్భంగా అధ్యక్షుడు పుతిన్ వచ్చే సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలు సుకుంటారని ఉషాకోవ్ చెప్పారు. ఈ సంవత్సరం టియాంజిన్‌లో ఇరువురు నాయకులు తమ తొలి సమావేశాన్ని నిర్వహిస్తారని , వారు నిరంతరం ఫోన్‌లో సంప్రదిస్తున్నారని తెలిపారు. పుతిన్‌తో వార్షిక శిఖరాగ్ర సమావేశం కోసం, కజాన్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి ప్రధానమంత్రి మోదీ గత సంవత్సరం రెండుసార్లు రష్యాకు వెళ్లారు. వార్షిక శిఖరాగ్ర సమావేశానికి రష్యా అధ్యక్షుడు భారత్ ను సందర్శించనున్నారు.

## NSD

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 12 5వ సంచిక. కాగా , ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్ , AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

## NSD

**<u>బ్రేక్</u>**

**GDP**

2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ త్రైమాసికంలో మన దేశ వాస్తవ స్థూల దేశీయోత్పత్తి ( GDP) ఐదు త్రైమాసికాల గరిష్ట స్థాయిలో 7.8 శాతం పెరుగుతుందని కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ సూచించింది. గత ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో, GDP 7.4 శాతం పెరిగింది . అయితే గత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఇది 6.5 శాతంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి నామమాత్రపు GDP 8.8 శాతం వృద్ధి రేటును సూచిస్తుంది.

**NSD**

**AMIT SHAH-MUMBAI**

ముంబై నగరంలో జరిగే గణేశోత్సవ ఉత్సవాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆయన నిన్న సాయంత్రం ముంబై చేరుకున్నారు. ముంబైలోని ప్రసిద్ధ గణేష్ మండ పాలలో ఒకటైన లాల్‌బాగ్ చా రాజాను అమిత్ షా ఈరోజు సందర్శిస్తారు. ముంబైలోని బాంద్రా , అంధేరి ప్రాంతంలోని మరికొన్ని గణేష్ మండ పాలను కూడా ఆయన సందర్శిస్తారు. ఈ పర్యటనలో, ప్రస్తుత రాజకీయ పరిస్థితి , కొనసాగుతున్న మరాఠా నిరసనలు , రాబోయే మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి సన్నాహాల గురించి చర్చించడానికి అమిత్ షా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తో సమావేశమవుతారు. అమిత్ షా ను ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ లు కూడా కలుసుకోవచ్చు.

**NSD**

**MOC-REDDY**

భారత గనుల మంత్రిత్వ శాఖ , జపాన్ ఆర్థిక , వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ( METI) మధ్య కుదిరిన ఖనిజ వనరులపై సహకార ఒప్పందం పట్ల కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇంధన భద్రత, జాతీయ భద్రత, 2070 నాటికి నికర శూన్య ఉద్గారాల లక్ష్యాన్ని సాధించడానికి విభిన్న రంగాలలో కీలకమైన ఖనిజ సరఫరా గొలుసులను ప్రోత్సహించేందుకు మన దేశం చేస్తున్న ప్రయత్నాలకు ఈ MOC తోడ్పడుతుందని కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు.

**NSD**

**IMD**

కర్ణాటక తీరప్రాంతం, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది. ఈశాన్య,

బీహార్, రాజస్థాన్, గుజరాత్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, దేశంలోని దక్షిణాదిలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసింది. అండమాన్ , నికోబార్ దీవులు , బీహార్, జమ్మూ-కాశ్మీర్-లడఖ్-గిల్గిట్-బాల్టిస్తాన్-ముజఫరాబాద్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ , సిక్కింలలో ఈరోజు ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది.

**NSD**

## 2030 CWG-OFFICIAL BID

2030 కామన్వెల్త్ క్రీడలను నిర్వహించడానికి మన దేశం ప్రతిపాదనను సమర్పించింది. రెండు దశాబ్దాల తర్వాత ఈ బహుళ-క్రీడల ఉత్సవాన్ని తిరిగి మన దేశంలో నిర్వహించాలని నిర్ణయించింది. కామన్వెల్త్ క్రీడల సంఘం నుంచి గుజరాత్ ప్రభుత్వం నుండి ప్రాతినిధ్యం వహించిన ప్రతినిధి బృందం నిన్న లండన్‌లో కామన్వెల్త్ క్రీడల అధ్యక్షుడు ఈ మేరకు డాక్టర్ డోనాల్డ్ రుకరేకు అధికారిక బిడ్‌ను సమర్పించింది. కామన్వెల్త్ క్రీడల కు 100 సంవత్సరాలు ముగుస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఈ క్రీడాశతాబ్ది ఎడిషన్ కు అహ్మదాబాద్ ఆతిథ్యం ఇస్తుందని మన దేశం ఆ ప్రతిపాదనలో పేర్కొంది.

**NSD**

**BADMINTON**

పారిస్‌లో జరిగిన బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి , చిరాగ్ శెట్టి సెమీఫైనల్‌లోకి ప్రవేశించి, టోర్నమెంట్‌లో మన దేశానికి పతకం ఖాయం చేశారు. భారత జంట క్వార్టర్ ఫైనల్స్ లో 21-12, 21-19 తేడాతో మలేషియాకు చెందిన రెండవ సీడ్ ఆరోన్ చియా, సోహ్ వూయి యిక్‌లను ఓడించింది.

**NSD**

శాసనసభ సమావేశాలు

తెలంగాణ రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు ఈరోజు నుంచి ప్రారంభమవుతున్నాయి. ఈ ఉదయం పది గంటల 30 నిమిషాలకు ఇరు సభలు సమావేశమవుతాయి. ఈ సమావేశాలు ఎన్ని రోజులు కొనసాగుతాయనే అంశాన్ని సభా వ్యవహారాల సంఘం ఈరోజు నిర్ణయిస్తుంది

ఎమ్.ఎస్.ఎల్ / డెస్క్

**SWATI MP-II 30.08.2025**

**MORN PM-JAPAN**

Prime Minister Narendra Modi and his Japanese counterpart Shigeru Ishiba have unveiled a comprehensive decade-long roadmap aimed at deepening strategic, economic, and technological cooperation between the two countries. The two leaders made the announcement after summit talks in Tokyo yesterday. In a social media post, Prime Minister Modi said, during the 15th India-Japan Annual Summit, Prime Minister Ishiba and him reviewed the full range of bilateral ties between our nations and agreed to further strengthen the India-Japan Special Strategic and Global Partnership.

In a joint press meet after the talks, Prime Minister Modi said, the two countries have chalked out a roadmap for the next decade which will focus on sectors like investment, innovation, environment, technology, health, mobility, people-to-people exchanges and state-prefecture partnerships. Mr Modi said, both countries have set a target of 10 trillion yen investment in India from Japan in the next 10 years. The two countries will also give special attention to connecting Small and Medium Enterprises and Start-ups from both countries with collaboration in artificial intelligence, semiconductors, environment, and healthcare set to feature prominently. He also urged the Japanese companies to, "Make in India, Make for the world".

**(S/B PM-TEN TRILLION YEN INVESTMENT)**

The Prime Minister announced an ambitious Action Plan for Human Resource Exchange and Cooperation between two countries, setting a target of facilitating the two-way movement of more than five lakh people from different sectors between India and Japan over the next five years. He affirmed India and Japan's commitment to a free, open, peaceful, prosperous, and rules-based Indo-Pacific while announcing that both countries have decided to further strengthen mutual cooperation in

defence industry and innovation. He said, both countries have the same concerns about terrorism and security with respect to defence and maritime security.

**(S/B PM-SECURITY)**
**<><><>CB/PIB/MEA/OM AWASTHI/TOKYO/MAIL/0453 HRS**

JEETNDRA NP-I 29.08.2025'

**PM MODI-PTUIN MEETING**

Russian President Vladimir Putin will travel to India in December, Kremlin foreign policy aide Yuri Ushakov said today. Ushakov said President Putin will meet Prime Minister Narendra Modi on Monday on the sidelines of the Shanghai Cooperation Organisation (SCO) Summit in China's Tianjin city to discuss the preparations for his visit to India. He said, in Tianjin, the two leaders will have their first meeting this year, although they have been regularly in touch on the phone. Prime Minister Modi had travelled to Russia twice last year for an annual summit with Putin and to attend the BRICS Summit in Kazan.The Russian president is visiting India for the annual summit. US President Donald Trump has doubled tariffs on Indian goods to a whopping 50 per cent, including a 25 per cent additional duties for India's purchase of Russian crude oil.
NET/2308HRS

**SWATI MP-I 30.08.2025**

**AMIT SHAH-MUMBAI**

Union Home Minister Amit Shah reached Mumbai last evening on a two-day visit to attend Ganeshotsav festivities in the city. Mr. Shah will visit the Lalbaug cha Raja, one of the famous Ganesh mandals in Mumbai, today. He will also visit some other Ganesh Mandals in Bandra and Andheri area of Mumbai. During the visit, Mr. Shah is expected to meet Maharashtra Chief Minister Devendra Fadnavis to discuss the current political situation, the ongoing Maratha protests, and the BJP's preparations for the upcoming Maharashtra local body elections. He may also meet Deputy Chief Ministers Eknath Shinde and Ajit Pawar.

**JEEVAN/NIVEDITA/MUMBAI/MAIL/0459 HRS**

**SWATI MP-I 30.08.2025**

**MOC-REDDY**

Union Minister of Coal and Mines, G Kishan Reddy, has hailed the Memorandum of Cooperation (MoC) on Mineral Resources signed between the Ministry of Mines and Japan's Ministry of Economy, Trade and Industry (METI). In a social media post, Mr Reddy said, the MoC aligns with India's efforts to diversify critical mineral supply chains which are vital for energy security, national security, and the goal of net zero emissions by 2070. The Minister highlighted that as part of the deal, the two sides will exchange information on mineral resources and policies including regulations, auctions, sustainable deep-sea mining, extraction, processing, stockpiling of critical minerals and possible joint development of critical mineral projects. He added that this will promote joint investments in exploration, mining, and processing of critical minerals in India and resource-rich countries. The two sides will also explore additional mutually agreed forms of cooperation. Mr Reddy underlined that the government is committed to achieving Atmanirbharta in critical minerals.

<><><>**CB SHIVANG/ADARSH/0529 HRS**

**GDP**

India's real Gross Domestic Product (GDP) is estimated to grow by 7.8 per cent in April to June quarter of financial year 2025-26, at a five-quarter high. In the fourth quarter of the last financial year, the GDP had grown by 7.4 per cent, whereas the same stood at 6.5 per cent in the first quarter of previous fiscal year. According to the Quarterly Estimates of GDP for first Quarter of current fiscal released by the Ministry of Statistics and Programme Implementation, Nominal GDP has witnessed a growth rate of 8.8 per cent in during the same period.

**2030 CWG-OFFICIAL BID**

India has officially submitted its proposal to host the 2030 Commonwealth Games, marking a significant step in its ambition to bring the multi-sport event back to the country after two decades. The formal bid was submitted to the President of Commonwealth Sport (the Commonwealth Games Federation) Dr. Donald Rukare by a delegation with representation from the Commonwealth Games Association of India and the Government of Gujarat in London yesterday. The bid positions Ahmedabad as the host city for the Centenary edition of the Games, marking 100 years of the Commonwealth Games.

**BADMINTON**

In Badminton, Men's Doubles pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty have stormed into the semifinal of World Championships in Paris, assuring India of a medal at the tournament. The World Number 9 thrashed second seeds Aaron Chia and Soh Wooi Yik of Malaysia, 21-12, 21-19, in the quarterfinals.

**SWATI MP I 30.8.25**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Coastal Karnataka, Himachal Pradesh, Punjab and Uttarakhand today. Met department has also predicted heavy rainfall at isolated places over North East, Bihar, Rajasthan, Gujarat, Delhi, Madhya Pradesh, Maharashtra and parts of South India today. Thunderstorm accompanied with lightning and gusty winds is very likely at isolated places over Andaman and Nicobar Islands, Bihar, Jammu-Kashmir-Ladakh-Gilgit-Baltistan-Muzaffarabad, Jharkhand, Odisha, Telangana and West Bengal and Sikkim today. The weatherman said isolated heavy rainfall is likely to continue over Northwest India during next five days with isolated heavy rainfall over Himachal Pradesh till tomorrow and Uttarakhand till 2nd September.

<><><>ADITYA/SUPARNA/0642 HRS